

# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

- అర్జీదారుల పట్ల సంబంధిత శాఖల అధికారులు ప్రజల్లో నమ్మకాన్ని పెంచే విధంగా పని చేయాలి
- ప్రజావాణి కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కలెక్టర్లు
- సమస్యల పరిష్కారానికి సత్వరం కృషి చేస్తామని హామీ..


ప్రభాత సమాచారం Digital Edition

తెలంగాణ తెలుగు దినపత్రిక

జిల్లా అనుబంధం

మంగళవారం | 22 అక్టోబర్ 2024 | 11 పేజీలు









- గోండు యువకుడి ఎదుగుదల చూసి జీర్ణించుకోలేక దుష్ప్రచారం
- ఖానాపూర్‌లో నాలుగు దశాబ్దాల రాజకీయ చరిత్రను తిరగ రాసిన గోండు యువకుడిపై కన్నెర్ర..
- శరవేగంతో సాగుతున్న అభివృద్ధి కంటగింపుగా మారింది
- నియోజకవర్గ ప్రజలతో రాత్రింబగళ్ళు మమేకమవుతూ అభివృద్ధికి కృషి చేస్తున్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్
- కార్యకర్తలు, నాయకుల్లో అసంతృప్తి అంటూ ప్రజలను తప్పుదోవ పట్టించే కుటిల ప్రయత్నం..
- ఎమ్మెల్యేపై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదు.. బొజ్జు అభిమానులు

వివరాలు 10లో



# ఆదివాసీ ఎమ్మెల్యేను బద్నాం చేసేందుకు కుట్ర..!



■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌ను బద్నాం చేసేందుకు కుట్ర జరుగుతోంది. ఆయనను రాజకీయంగా బలహీన పరిచేందుకు కొన్ని శక్తులు పావులు కదుపుతున్నాయి. ఖానాపూర్ నియోజకవర్గంలో ఆయన రాజకీయంగా ఎదుగుతున్న తీరును చూసి ప్రతిపక్షాలే కాదు సొంత పార్టీ నేతలు కూడా జీర్ణించుకోలేక పోతున్నారు. కొంత మంది సొంత పార్టీ నేతలను పట్టించుకోవడం లేదని, ఫోన్‌లో అందుబాటులో ఉండడం లేదని దుష్ప్రచారం చేస్తున్నారు. నాలుగు దశాబ్దాల ఖానాపూర్ నియోజకవర్గ రాజకీయ చరిత్రను తిరుగరాసి ప్రతిపక్షాలను మట్టి కరిపించి వెడ్మ బొజ్జు పటేల్ ఎమ్మెల్యేగా విజయం సాధించడాన్ని పలువురు జీర్ణించుకోలేక పోతున్నారు. ఉద్యమకారుడిగా, సామాజిక కార్యకర్తగా ప్రజల మధ్య పనిచేసి ఎమ్మెల్యేగా ఎదిగిన వెడ్మ బొజ్జు పటేల్ పనితీరు సొంత పార్టీలోని పైరవీకారులకు నచ్చక పోగా ప్రతిపక్షాలను కలవర పెడుతోంది. ఎమ్మెల్యే పని తీరుతో సంతృప్తితో ఉన్న పార్టీ క్యాడర్ ఆయనకు అండగా నిలుస్తోంది. ఇది నచ్చక కొందరు పార్టీ నాయకుల్లో అసంతృప్తి అంటూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు.

### తుడుం దెబ్బ ఆధ్వర్యంలో

## కలెక్టరేట్ ఎదుట ధర్నా



సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలో భాగంగా షరతులు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా చేపట్టారు. కార్యాలయం ఎదుట రైతులు చేపట్టిన ఈ ధర్నాలో పోలీసులకు, ఆదివాసీ రైతులకు మధ్య తోపులాట చోటు చేసుకుంది. దీంతో స్వల్ప ఘర్షణకు దారి తీసింది.

## పోలీసు అమరవీరులకు ఘన నివాళి

ప్రభాత సమాచారం, న్యూస్ నెట్‌వర్క్

మనం కంటినిండా నిద్రపోతున్నామన్నా.. రోడ్లపై రాత్రిపూట కూడా ధైర్యంగా తిరుగుతున్నామన్నా.. కారణం పోలీసులు..! శాంతి భద్రతల పరిరక్షణలో వారి సేవలు అజరామరం..! సంఘ విద్రోహ శక్తుల కుట్రలు చీలుస్తూ.. దొంగల ఆటకట్టిస్తూ.. అనునిత్యం ప్రజలకు రక్షణ కల్పిస్తారు.. విధి నిర్వహణలో కొన్ని కేసులు ఛేదించే క్రమంలో ప్రాణాలు సైతం అర్పిస్తారు.. ఇలా ఎంతో మంది పోలీసులు ప్రాణాలు కోల్పోయారు.. వారి స్ఫూర్తిదాయక పోరాటానికి గుర్తుగా సోమవారం ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాల్లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

- అమరవీరుల కుటుంబాలను ఆదుకుంటాం
- జిల్లా కలెక్టర్ రాజర్షి షా
- అమరవీరుల త్యాగాలు మరువలేనివి
- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ గౌస్ ఆలం
- పాల్గొన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్ రావు, ఎమ్మెల్యేలు, అధికారులు..



## జోగురామన్నపై కేసు నమోదు

సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో..



11

### రూ. కోటి విలువ చేసే..

## గంజాయి దహనం



## పత్తి కొనుగోళ్లు వాయిదా

- అకాల వర్షంతో 23కు బదులు 25కు వాయిదా
- మార్కెట్ యార్డ్‌ను సందర్శించిన కలెక్టర్, ఎఎస్పీ

సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్, ఎస్పీ గౌస్ ఆలం, సంబంధిత అధికారులతో మార్కెట్ యార్డ్‌ను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం 23న ప్రారంభం కానున్న పత్తి కొనుగోలు 25కు వాయిదా వేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. రానున్న రెండురోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున 25కువాయిదా వేయడం జరిగిందన్నారు.

### జైనూర్ మండల కేంద్రంలో

## సెక్షన్ 144 సడలింపు



# ఓటరుగా నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలి

## రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**మంచిర్యాల, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**
మెదక్-ఆదిలాబాద్-నిజామాబాద్-కరీంనగర్ ఉపాధ్యాయుల, పట్టభద్రుల ఎం.ఎల్.సి. ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకునే అర్హత గల ప్రతి ఒక్కరు తమ ఓటు నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎం.ఎల్.సి. నియోజకవర్గ పరిధిలోని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, రాజస్వ మండల అధికారులు, ఎన్నికల అధికారులతో ఓటు హక్కు నమోదుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఉపాధ్యాయులు, పట్టభద్రుల ఎం.ఎల్.సి. ఎన్నికలకు సంబంధించి ఓటు హక్కును పూర్తి స్థాయిలో వినియోగించుకునేందుకు అర్హత గల ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు నమోదు చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఉపాధ్యాయులు ఎం.ఎల్.సి. కొరకు ఫారం-19, పట్టభద్రుల ఎం.ఎల్.సి. కొరకు ఫారం-18 ద్వారా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని తెలిపారు. స్వీప్ యాక్టివిటీస్ ప్రారంభించాలని, దివ్యాంగులు, అంధులు, ట్రాన్స్ జెండర్లు, వయోవృద్ధులు, 18 సం॥లు వయస్సు నిండి అర్హత గల వారిని ఓటరు జాబితాలో తప్పనిసరిగా నమోదు చేయాలని, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు కార్యాచరణ అమలుపై నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఎం.ఎల్.సి. ఎన్నికలకు సంబంధించి ప్రజలకు అవగాహన కలిగించే విధంగా విస్తృత స్థాయి ప్రచారం నిర్వహించాలని, ప్రజల రద్దీ అధికంగా ఉండే ప్రాంతాలలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, కరపత్రాలు పంపిణీ చేయాలని, ఆటోల వెనుక సిక్కర్లు ఏర్పాటు చేయాలని, ఆడియో, వీడియో సాధనాల ద్వారా ప్రచారం నిర్వహించాలని, అన్ని కళాశాలల్లో ఓటు నమోదుపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. స్వయం సహాయ సంఘాలతో సమావేశాలు నిర్వహించి ర్యాలీలు, 2కె రన్ కార్యక్రమాలు, షాపింగ్ మాల్స్ వద్ద అవగాహన కల్పించే విధంగా ఏర్పాట్లు చేయాలని, ఆదివాసీ, గిరిజన ప్రాంతాలలో ప్రచారం నిర్వహించి అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా పౌరసంబంధాల అధికారి, ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ ద్వారా దినపత్రికలు, ఎలక్ట్రానిక్, కేబుల్ చానళ్ళ ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్తో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వీప్ యాక్టివిటీస్పై సమావేశాలు నిర్వహించి ప్రణాళికబద్ధంగా కార్యచరణ అమలు చేయాలని తెలిపారు. కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. జిల్లాలోని నియోజకవర్గాల వారిగా చేపట్టవలసిన కార్యక్రమాలతో కార్యచరణ రూపొందించి పూర్తి స్థాయిలో అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, భూ సేకరణ ప్రత్యేక అధికారి డి. చంద్రకళ, మంచిర్యాల తహశిల్దార్ రఫతుల్లా, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## ఎంపీ నగేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నేతలు



**ఆదిలాబాద్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ బీజేపీ ఎంపీ గోడం నగేష్ పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ సోమవారం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణ యాదవ్, లాల మున్నా, ప్రవీణ్ పాల్గొన్నారు.

**గుడిహత్నూర్...**
ఎంపీ గోడం నగేష్ పుట్టినరోజు సందర్భంగా యూత్ ప్రెసిడెంట్ వసీమ్ ఖాన్ సోమవారం ఎంపీని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఇలియాజ్, వసీమ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.



## ఆదివాసీల హక్కులను కాపాడాలి

**బేల, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**
ఆదివాసిల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వాలు కృషి చేయాలని జిల్లా కొలం హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు గోవింద్ రావ్ డిమాండ్ చేశారు. ఆదివాసి పోరాట యోధులు కొమరంభీం, కొమరం సూరుల వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం బేల మండల కేంద్రంలో నిర్వహించారు. ఆదివాసీలు పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. సాంప్రదాయ బద్దంగా పూజలు నిర్వహించి జెండాను ఆవిష్కరించారు.

## అర్జీల పరిష్కారానికి సత్వర చర్యలు : ఐటీడీఏ పీఓ



**ఉట్నూర్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**
గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బు గుప్తా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల అర్జీలను స్వీకరించారు. ఉట్నూర్ మండలం బోయవాడ గ్రామానికి చెందిన శంకర్ తనకి ఉద్యోగం కల్పించాలని, కాసిపేట్ మండలం మాలకెపల్లి గ్రామానికి చెందిన ఆత్రం శంకర్ తనకి పై చదువులకు కొరకు ల్యాప్ టాప్ మంజూరు చేయించామని .పింఛన్, రెండుపడక గదుల ఇండ్లు, స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని ప్రజలు దరఖాస్తులు సమర్పించారు. సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని పీవో సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు .ఈ ప్రజావాణిలో,(ఏపిఒ)వసంత్ రావు, (ఏడియంఅండ్‌హెచ్ఒ) ఈఈ భీంరావ్,కుడిమేత మనోహర్, (ఏఒ) దామోదర్, (పిఎచ్ఒ)సందీప్ కుమార్, ఏపిఒ (పివిటిజి) జెడిఎమ్ నాగభూషణం (పేసా కోఆర్డినేటర్) వసంతరావు, డిపిఒ ప్రవీణ్, మేనేజర్ లింగు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**బోథ్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**
బోథ్ మండలంలోని గుర్రాలతండ కు చెందిన జవహర్ సింగ్ అనే వ్యక్తి ఇటీవల హఠాన్మరణం చెందాడు. దీంతో ఆయన మిత్రులు సొనాల జడ్పీఎస్ఎస్ 1991-92 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు రూ.50,000 ఆర్థిక సాయం అందజేశారు. స్నేహితుడి కుటుంబానికి ఏ అవసరం వచ్చిన అండగా ఉంటామన్నారు. ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. స్నేహితులు అంటే బతికి ఉండగానే కాకుండా చనిపోయిన తర్వాత కూడా వారి కుటుంబ సభ్యులకు ఓదార్పును ఇవ్వడం గొప్ప విషయమని పలువురు అభినందించారు.



## పీఆర్టీయూ టీఎస్ అభ్యర్థిని గెలిపించండి



**ఆదిలాబాద్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**
ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్టీయూ టీఎస్ అధికారిక అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డిని గెలిపించాలని పీఆర్టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము కృష్ణ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం ఆదిలాబాద్ అర్బన్ మండలంలోని వివిధ పాఠశాలలో ఉపాధ్యయ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొమ్ము కృష్ణ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హత గల అందరు ఉపాధ్యాయులు ఓటరు నమోదు చేసుకోవాలని కోరారు. అధికారిక అభ్యర్థి శ వంగ మహేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.



## విద్యార్థులకు నోట్ బుక్‌ల పంపిణీ

**ఇచ్చోడ, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు ఆదివాసి సకల కళా సంక్షేమ సంఘం డైరెక్టర్ కాట్లే శ్రీధర్ నోటుబుక్కులను పంపిణీ చేశారు. తెలంగాణ భాషా సాంస్కృతిక సంచాలకులు హరికృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకొని పాఠశాలల్లోని విద్యార్థులకు నోటు బుక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సకల కళా సంక్షేమ సంఘం కార్యదర్శి ఆనంద, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటరుగా నమోదు చేసుకోవాలి




**ఆదిలాబాద్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**
ఎమ్మెల్సీ ఎన్నికల కోసం అర్హులైన ప్రతిఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని ఎమ్మెల్సీ అభ్యర్థి పడాల రవీందర్ కోరారు. సోమవారం ఆదిలాబాద్ పట్టణంలోని ప్రభుత్వ గజిటెడ్ నంబర్1 పాఠశాలలో ఓటు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నీలా దేవితో అలాగే ఉపాధ్యాయులతో వందశాతం ఓటు నమోదు చేసుకోవాలని కోరారు. అనంతరం ఉపాధ్యాయ సమస్యలపై చర్చించారు.

## దివ్యాంగుల బస్‌పాస్ కౌంటర్

**జైనథ్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**
ఈ నెల 22న జైనథ్ మండల కార్యాలయంలో ఉ॥10 గంటల నుంచి సా॥ 5 గంటల వరకు దివ్యాంగుల బస్ పాస్ మొబైల్ కౌంటర్ ఏర్పాటు చేసినట్లు ఆర్టీసి డిపో మేనేజర్ కల్పన తెలిపారు. సదరం సర్టిఫికెట్ ఒరిజినల్, జిరాక్స్‌తో పాటు ఆధార్ కార్డు, ఒక పాస్పోర్ట్ సైజ్ ఫోటో తీసుకురావాలన్నారు. రూ.50 చెల్లిస్తే 50 శాతం రాయితీతో దివ్యాంగుల బస్సు పాస్ పొందవచ్చున్నారు.

## పంచాయతీ కార్యదర్శుల ఫోరం కమిటీ ఎన్నిక

**ఆదిలాబాద్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**
పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా ఎన్నికలు సోమవారం ఆదిలాబాద్ టీఎన్జీవో సంఘ భవనంలో నిర్వహించారు. ఈ మేరకు పంచాయతీ కార్యదర్శుల జిల్లా అధ్యక్షులుగా జొన్నపల్లి సంజీవ్ రావు, కార్యదర్శిగా బొర్లకుంట దుర్గయ్య , కోశాధికారి ఇజ్జగిరి రాందాస్ తో పాటు తదితరులను ఎన్నుకున్నారు. నూతన ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సంద అశోక్, నవీన్ కుమార్ నియామక పత్రాలను అందజేసి అభినందనలు తెలిపారు.



ప్రభాత సమాచారం Digital Edition
తెలంగాణ తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్ జిల్లా వార్తలు
TELANGANA TELUGU DAILY
03 | మంగళవారం । 22 అక్టోబర్ । 2024
https: epaper.prabhathasamacharam.com

# పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా
- శాంయుత సమాజమే పోసుల లక్ష్యం
- జిల్లా ఎస్పీ గౌష్ ఆలం
- నివాళులర్పించిన అమరవీరుల కుటుంబ సభ్యులు, పోలీసు అధికారులు
- ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో నిర్వహించిన స్మృతి పరేడ్
- ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె ప్రభాకర్ రావు. ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, అనిల్ జాదవ్








**ఆదిలాబాద్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**
శాంతి భద్రతల పరిరక్షణ, దేశ సరిహద్దు రక్షణ కోసం విది నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సోమవారం ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో అమరవీరుల స్తూపం వద్ద ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ అమరవీరుల స్తూపం నూతనంగా జిల్లాలో అమరులైన పోలీసుల ముఖ చిత్రాలతో ఏర్పాటు చేయడం తెలంగాణలోనే ప్రథమంగా ఉండటం విశేషం. స్తూపం వద్ద జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్ రావు, కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ గౌష్ ఆలం, రెండవ బెటాలియన్ కమాండెంట్ నితికా పంత్, ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, అనిల్ జాదవ్ , ఇతర శాఖల ఉన్నతాధికారులు పోలీసు ఉన్నతాధికారులు ముఖ్యంగా అమరవీరుల కుటుంబ సభ్యులతో కలిసి పుష్పగుచ్ఛాలతో స్తూపం వద్ద నివాళులర్పించడం జరిగింది. జిల్లా పోలీసు యంత్రాంగం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఫ్లాగ్ డే సందర్భంగా భారీ ఏర్పాట్ల మధ్య అమరవీరులను స్మరించుకున్నారు. దేశవ్యాప్తంగా దేశ రక్షణలో విధి నిర్వహణమే ముఖ్యంగా అసువులు బాసిన 214 మంది పోలీసు సిబ్బంది, అధికారుల పేర్లను అదనపు ఎస్పీ ఆపరేషన్ సురేందర్రావు చదువుతూ స్మరించుకున్నారు. ముందుగా ఉన్నతాధికారులు అందరూ కలిసి స్తూపం వద్ద జ్యోతి వెలిగించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం సాయుధ పోలీసులు అమరవీరులకు సలామి శస్త్ర ద్వారా గౌరవ వందనాన్ని సమర్పించి, ఆయుధాలను తలకిందులుగా చేసి శోక్ శస్త్ర ద్వారా రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. అమరవీరులను స్మరించుకుంటూ జిల్లా పోలీసు యంత్రాంగం అధికారులు కలిసి స్థానిక కలెక్టర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీని నిర్వహించారు. అమరవీరుల కుటుంబ సభ్యులతో మాట్లాడి ఎలాంటి సమస్యలనైనా పరిష్కరించే దిశగా జిల్లా పరిపాలన, పోలీసు యంత్రాంగం పూర్తి సహాయ సహకారాలు అందిస్తాందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ తమ కుటుంబ సభ్యులను సైతం లెక్కచేయకుండా విధి నిర్వహణలో ఒక పోలీసు వ్యవస్థనే ఇతరుల కోసం ప్రాణాలను సైతం అర్పిస్తుందని తెలియజేశారు. పోలీసులు నిస్వార్ధమైన సేవలను అందిస్తారని వారికి ప్రతి ఒక్కరూ సహకరిస్తూ నేర నియంత్రణలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. ప్రతి సంవత్సరం అమరవీరులను స్మరించుకుంటూ వారికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేయాలని వారి కుటుంబ సభ్యులను సమాజంలో ఉన్నత స్థానాలకు ఎదిగేలా కృషి చేయాలన్నారు. విధి నిర్వహణలో పోలీసులు చేసిన త్యాగాలను నిరంతరం స్మరించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్ మాట్లాడుతూ విధి నిర్వహణలో వీరోచితంగా పోరాడి చేయనీయుల చేతులు అసువులు బాసిన పదిమంది సిఆర్పిఎఫ్ జవాన్ల వీర మరణం సందర్భంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. అమరుల సంస్మరణలో భాగంగా జిల్లాలో పది రోజుల పాటు ప్రజాహిత కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాలో పోలీసులు సంఘవిద్రోహశక్తులతో పోరాడి చిరస్మరణీయులైన విషయం గుర్తు చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నందు 50 మంది పోలీసు అధికారులు సిబ్బంది సంఘవిద్రోహ శక్తులతో ప్రాణాలను కోల్పోయారన్నారు. ఈ సంవత్సరం నార్నూరు మండలంలో గ్రేహౌండ్స్ పోలీసు ఆడే ప్రవీణ్ ప్రాణాలను కోల్పోయిన విషయం తెలియజేశారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు సిబ్బంది యొక్క కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేస్తూ ఎలాంటి అవసరాలైన జిల్లా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించాలన్నారు. పోలీసు అధికారులు సిబ్బంది కలిసి అమరవీరులను స్మరించుకుంటూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, రెండవ బెటాలియన్ కమాండెంట్, ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, అనిల్ జాదవ్‌తో పాటు పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులతో పాటు అదనపు ఎస్పీ సురేందర్ రావు, డీఎస్పీలు జీవన్ రెడ్డి, శ్రీనివాస్, నాగేందర్, సురేందర్ రెడ్డి, ఇతర శాఖల ఉన్నతాధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జీఓ 29ను వెంటనే రద్దు చేయాలి : డీటిఎఫ్ డిమాండ్



**ఉట్నూర్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**
రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గ్రూప్ వన్ ఉద్యోగాల నియామకాలలో ప్రవేశపెట్టిన జీవో 29 ని వెంటనే రద్దు చేయాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ముడుగు శామ్యూల్ డిమాండ్ చేశారు. సోమవారం ఉట్నూరు మండల కేంద్రంలోని ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఉద్యోగ నియామకాలు లేక విసిగిపోయిన నిరుద్యోగులు కొత్త ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చుకున్నారని అన్నారు. అధికారంలోకి రాగానే ఉద్యోగ నియామకాలు చేపడతామని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించడంతో నిరుద్యోగులు ఎంతో ఆశతో కాంగ్రెస్కు ప్రభుత్వాన్ని కట్టబెట్టారని అన్నారు. ఉద్యోగుల నియామకాలలో ఎస్సీ ఎస్టీ బీసీలకు మేలు జరగకుండా ఓసీలకు లాభం కలిగించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జీవో 29 తో ఎంతో నష్టం జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీలకు అన్యాయం చేయనున్న ఈ జీవోను వెంటనే రద్దుచేసి పాత జీవో 55 ప్రకారం మాత్రమే ఉద్యోగ నియమకాలు చేపట్టాలని అన్నారు. 85% ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ సామాజిక వర్గాలకు అన్యాయం చేయడానికి పూనుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు. గ్రూప్ వన్ ఉద్యోగాల చేసేవారికి ఉన్నత ఉద్యోగాల నియామకాలలో పదోన్నతులు లభించే అవకాశాలు ఉంటాయన్నారు. సమావేశంలో డిటిఎస్ ప్రతినిధులు రాథోడ్ ఉపేందర్, బండి రాజారాం, ప్రకాష్, రాధా పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలో
# సమస్యలు పరిష్కరించండి



**గుడిహత్నూర్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**
గుడిహత్నూర్ మండలంలోని తోషం ఆశ్రమ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (టిఏజిఎస్) జిల్లా అధ్యక్షుడు ఊయిక విష్ణు అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ రాజర్షిషాను కలిసి వినతి పత్రం అందజేశారు. ఆశ్రమ పాఠశాలకు డైనింగ్ హాల్, ప్రహరీ గోడ, మురుగుదొడ్లు, తాగునీటి సమస్యను పరిష్కరించాలని విన్నవించగా, కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు.

# అర్జీదారుల సమస్యలను పరిష్కరించాలి



**ఆదిలాబాద్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**
ప్రజావాణి సందర్భంగా సోమవారం జిల్లా పాలనాధికారి రాజర్షి షా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అర్జీదారుల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజావాణిలో 93 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్ శ్యామల దేవి లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. స్వీకరించిన అర్జీలను సంబంధిత అధికారులకు ఇస్తూ దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ మండల ప్రత్యేక అధికారులు ప్రతీ పాఠశాలలను సందర్శించాలని, పాఠశాలలలో విద్యార్థుల హాజరు, మెనూ ప్రకారం భోజనం, వసతుల పై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆదివాసీల నుంచి వినతి పత్రం
# స్వీకరించిన కలెక్టర్

**ఆదిలాబాద్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**
కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో వరంగల్ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ మేరకు రైతులకు రుణమాఫీ చేపట్టాలని తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేష్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఆదిలాబాద్ కలెక్టరేట్ ఎదుట చేపట్టిన ఆందోళనలో భాగంగా ఒకేసారి కార్యాలయంలోకి దూసుకువచ్చేందుకు ప్రయత్నం చేయగా.. అప్రమత్తమైన పోలీసులు విషయాన్ని వెంటనే కలెక్టర్ రాజర్షి షకు సమాచారం ఇవ్వగా, కలెక్టర్ వారి వద్దకు వచ్చి సమస్యను తెలుసుకొని వినతి పత్రం స్వీకరించారు.

# బోథ్‌లో విద్యార్థుల ర్యాలీ..

**బోథ్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**
బోథ్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో అక్టోబర్ 21 పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంను పురస్కరించుకొని స్థానిక పోలీసులు నాగభూషణం హై స్కూల్ విద్యార్థులు కలిసి పోలీసు సంస్కరణ స్మరనోత్సవ ర్యాలీని తీశారు. పోలీసు అమరవీరులను స్మరిస్తూ పట్టణ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు.అనంతరం స్థానిక బస్టాండు ప్రాంతంలో పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ విధి నిర్వహణలో అమరులైన పోలీసు అధికారులను స్మరించుకోవడం అందరి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో సిఐ రమేష్, ఎస్ఐ ప్రవీణ్ కుమార్, నాగభూషణం పాఠశాల కరస్పాండెంట్ కిషోర్ కుమార్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.



# సీపీఎం సభలను జయప్రదం చేయండి

**ఆదిలాబాద్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**
ఈనెల 25న జరిగే సీపీఎం పార్టీ ఆదిలాబాద్ రూరల్ మండల మహాసభలను జయప్రదం చేయాలనీ ఆ పార్టీ మండల కార్యదర్శి నెల్ల స్వామి అన్నారు. సోమవారం మండలంలోని యాపల్ గూడా గ్రామ పంచాయితీ పరిధిలోని రాములు గూడా గ్రామంలో మహాసభలకు సంబందించిన కరపత్రాలు గ్రామస్తులతో కలిసి విడుదల చేసారు. రూరల్ మండలంలోని సమస్యల పై చర్చించి భవిష్యత్ పోరాట రూపకల్పన చేసేందుకే ఈ మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# మాజీ మంత్రి హరీష్ రావుపై ఫిర్యాదు

**ఆదిలాబాద్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కారణంగా మాజీ మంత్రి,బీఆర్ఎస్ సీనియర్ నేత, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్ రావుపై కేసు నమోదు అయ్యింది. ఈ క్రమంలోనే మాజీ మంత్రికి వ్యతిరేకంగా బేగంబజార్ పోలీస్ స్టేషన్‌లో తెలంగాణ ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్ ఫిర్యాదు చేశారు. సీఎంపై రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. దీంతో హరీశ్ రావుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ప్రభాత సమాచారం Digital Edition
మంచిర్యాల జిల్లా వార్తలు
TELANGANA TELUGU DAILY









# పోలీసు అమరవీరుల సేవలు స్మరించుకోవడం ప్రతీఒక్కరి బాధ్యత

## రామగుండం సీపీ ఎం. శ్రీనివాస్

**మంచిర్యాల, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**

విధి నిర్వహణలో ప్రాణాలను లెక్క చేయకుండా ప్రజా రక్షణలో ఎల్లవేళలా ముందుండి పోరాడే పోలీసు అమరవీరుల సేవలు స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని రామగుండం కమీషనర్ ఆఫ్ పోలీస్ ఎం. శ్రీనివాస్ అన్నారు. సోమవారం పెద్దపల్లి జిల్లా రామగుండం పోలీస్ కమీషనరేట్ ఆవరణలో నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, పెద్దపల్లి డి.సి.పి. చేతనలతో కలిసి గౌరవ వందనం స్వీకరించి విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమీషనర్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ వివిధ సంఘ టనలో ఉగ్రవాదులచే, అసాంఘిక శక్తులచే పోరాడి అసువులు బాసిన అమర వీరుల ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ సంవత్సరం దేశ వ్యాప్తంగా 214 మంది పోలీస్ అధికారులు ప్రజా రక్షణలో ప్రాణత్యాగం చేశారని, పోలీసు అమరవీరుల సేవలు చిరస్మరణీయమని అన్నారు. 1959 అక్టోబరు 21న భారత్-చైనా సరిహద్దున సియాచిన్ ప్రాంతంలోని భూ భాగాన్ని ఆక్రమించేందుకు చైనా రక్షణ బలగాలు యత్నించగా డి.ఎస్.పి. కరమ్సింగ్ ఆధ్వర్యంలో 10 మంది సి.ఆర్.పి.ఎఫ్. జవాన్లు విధులు నిర్వర్తిస్తున్నారని, అక్సాయ్ చిన్ ప్రాంతంలోని హాట్ స్ప్రింగ్ వద్ద జరిగిన పోరాటంలో జవాన్లు అమరులయ్యారని అన్నారు. దేశ రక్షణ కోసం చివరి రక్తపు బొట్టు వరకు పోరాడి, దేశం కోసం ప్రాణాలు వదిలిన అమర జవాన్ల స్మారకార్థం ప్రతి సంవత్సరం అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా పాటిస్తున్నామని, వీరుల రక్తం పారిన ప్రదేశాన్ని పవిత్ర స్థలంగా భావించి అన్ని రాష్ట్రాల పోలీసులు సందర్శించి నివాళులర్పిస్తున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో, ప్రజల మాన, ప్రాణ రక్షణలో పోలీసు పాత్ర కీలకమైనదని, సంఘవిద్రోహక శక్తులకు వ్యతిరేకంగా పోరాడి తమ ప్రాణాలను పణంగా పెట్టి పోరాడే పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివని అన్నారు. ప్రాణం కంటే విధి నిర్వహణ గొప్పదని చాటిన అమరుల త్యాగాలు మరువలేనివని, వారి త్యాగాలను స్మరించుకునేందుకే పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. అనంతరం పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి. అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎ.సి.పి.లు, మంచిర్యాల, జైపూర్ ఎ.సి.పి.లు, ప్రకాష్, వెంకటేశ్వర్లు, ట్రాఫిక్, టాస్క్ ఫోర్స్ ఎ.సి.పి.లు, సి.ఐ.లు, ఇన్స్పెక్టర్లు, అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఎస్సీను వర్గీకరణ విరమించుకోవాలి



**జన్నారం, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**

ఎస్సీలను వర్గత్కరించే ఆలోచనను విరమించుకోవాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు గవ్వల శ్రీకాంత్ అన్నారు. సోమవారం మండలంలోని రాంపూర్ గ్రామంలో మాల నేతకాని ఉపకులాల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. కలిసి ఉన్న దళిత, గిరిజన బహుజనులను విడదీయడానికి కేంద్రంలో బీజేపీ దాని అనుబంధ సంస్థలు సుప్రీం కోర్టు జడ్జిని అడ్డం పెట్టుకొని ఇచ్చిన ఎస్సీ ఎస్టీ వర్గీకరణ క్రిమిలియర్ తీర్పు అని,దానిని అడ్డం పెట్టుకొని రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎగురుతున్నడన్నారు. మాదిగలు నేతకనిలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయలేదని భావించి రేవంత్ రెడ్డి మంత్రుల కమిటీ వేసాడని, నరేంద్ర మోడి బిజెపి ఎన్నికల ముందు బహిరంగంగానే దాని అనుబంధ సంస్థలు నాయకులు పూర్తి మెజార్టీ ఇస్తే రాజ్యాంగాన్ని తొగిస్తామని, రిజర్వేషన్ లను తీసేస్తామని చెప్పారని గుర్తు చేశారు. వారికి వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా ఉద్యమాలు జరిగినాయన్నారు. అందరు ఒక్కటై బీజేపీ ఆయా రాష్ట్రాల్లో ఓడిస్తే కక్ష్య కట్టి సుప్రీం కోర్టుతో తీర్పు ఇప్పించిందని దుయ్యబట్టారు. కార్యక్రమంలో రాంపూర్ మాజీ సర్పంచ్లు రవి, పద్మరావు, శ్రీనివాస్ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాంపూర్ గ్రామ కమి టీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రాజేందర్, ఉపాధ్యక్షులుగా రవి ప్రధాన కార్యదర్శి జాడి రాజన్న కోశాధికారి భూపెల్లి లచ్చయ్య సహాయ కార్యదర్శి రామటెంకి సత్తయ్య కార్యవర్గ సభ్యులుగా దూట బుచ్చయ్య, దేవేందర్ ఎలుమల సాంబయ్య సంతపూరి శ్రీనివాస్ మామిడి రమేష్ సలహాదారులు అల్లునూరి పద్మారావు గజెల్లి దయానంద్ ఆల్లునూరి రవి జాడి తిరుపతి అల్లునూరీ రత్నయ్య పౌలు బోర్లకుంట గంగారం లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# బెల్లంపల్లి పట్టణ భరోసా సోషల్ మీడియా సభ్యుల నియామకం



**బెల్లంపల్లి, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**

పట్టణంలో తెలంగాణ దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించబోయే పట్టణ భరోసా బాట కార్యక్రమాలకు సోషల్ మీడియా ఇన్ ఛార్జ్ లుగా ఎల్తూరి శంకర్, పైడిమల్ల చంద్రశేఖర్, మద్దెల గోపిలను నియమించినట్లు ఆ సంఘం నాయకులు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు, పట్టణంలోని ప్రజల సమస్యలను ఎమ్మెల్యే, ప్రభుత్వ అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే విధంగా కృషి చేస్తామన్నారు.

## రైతుల సౌకర్యార్థం పత్తి
# కొనుగోలు కేంద్రాల ఏర్పాటు



**మంచిర్యాల, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అక్టోబర్ 21, 2024 : 2024-25 సీజన్ పత్తి కొనుగోలు కొరకు జిల్లాలో రైతుల సౌకర్యార్థం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా వ్యవసాయ అధికారి కల్పన, మార్కెటింగ్ అధికారి మహ్మద్ షాబొద్దీన్ లతో కలిసి పత్తి కొనుగోలుపై రైతులకు అవగాహన కల్పించేందుకు గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 8 జిన్నింగ్ మిల్లులు ఉన్నాయని, కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రభుత్వం పత్తి మద్దతు ధర క్వింటాల్కు 7 వేల 521 రూపాయలుగా నిర్ణయించడం జరిగిందని, దళారులను నమ్మి మోసపోకుండా రైతులు కొనుగోలు కేంద్రాలలో పత్తిని విక్రయించి లబ్ధి పొందాలని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియ జరిగేలా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. పత్తి విక్రయించేందుకు కేంద్రాలకు వచ్చే రైతులకు త్రాగునీరు, ఇతర మౌళిక వసతులు కల్పించడం జరుగుతుందని, ఆధార్ కార్డు, మొబైల్ నంబర్, బ్యాంక్ అనుసంధానం, పత్తి కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే సమయంలో తేమ, తప్ప వంటి అంశాలలో పాటించవలసిన నియమాలు, కౌలు రైతుల ఒప్పంద పత్రాలు తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో సెంటర్ ఫర్ రూరల్ మేనేజ్మెంట్ నేషనల్ లెవల్ మానిటర్స్ సభ్యులు సి.వి. బాలమురళి, కె.హెచ్. సునీల్, గణాంక అధికారి సత్యం, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు లతో కలిసి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కొరకు చేపట్టవలసిన కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ప్రజల సంక్షేమంపై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సెంటర్ ఫర్ రూరల్ మేనేజ్మెంట్ నేషనల్ లెవల్ మానిటర్స్ సభ్యులు ఈ నెల 15 నుండి 19వ తేదీ వరకు జిల్లాలోని 4 మండలాలలో ఎంపిక చేసిన 10 గ్రామపంచాయతీలలో పర్యటించి గ్రామాలలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించడం జరిగిందని, ఆయా గ్రామాలలో కొనసాగుతున్న పనుల వివరాలతో రూపొందించిన నివేదికల ప్రకారం తదుపరి కార్యచరణ రూపొందించి ప్రణాళికబద్ధంగా పనులు నిర్వహించాలని తెలిపారు. గ్రామాల నుండి మండల కేంద్రానికి అనుసంధానమయ్యే బి.టి. రోడ్లు, మరమ్మత్తులు, పెన్షన్, భూగర్భ జల, వంతెనలు, సెగ్రిగేషన్ షెడ్లతో పాటు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఇతర ప్రజా ప్రయోజనకర పనులను వేగవంతం చేయాలని తెలిపారు. ప్రధానమంత్రి క్రిషి సంచాయ్ యోజన, ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన పథకాల క్రింద గ్రామాలలో వ్యవసాయానికి సాగునీరు, త్రాగునీరు, గ్రామాలను మండల కేంద్రాలకు అనుసంధానం చేసే అంతర్గత రహదారుల ఏర్పాటుపై అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. జిల్లా గ్రామీణాభివృద్ధి, వయోజన విద్య, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, పంచాయతీ శాఖ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో గ్రామీణాభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి






- ఆసిఫాబాద్ కుమ్రంభీం కలెక్టర్ వెంకటేష్ దోత్రే
- ఎందరో పోలీసు అమరవీరుల త్యాగాల ఫలితమే నేటి శాంతియుత వాతావరణం
- పోలీస్ అమరవీరుల కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లవేళలా తోడుగా నిలుస్తుంది
- జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు
- ఘనంగా పోలీస్ అమరవీరుల దినోత్సవం

**ఆసిఫాబాద్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**

ఎండనక, వాననక ప్రతినిత్యం ప్రజల భద్రతా కోసం పోలీసులు పాటుపడడం వల్లనే ఈరోజు ప్రతి ఒక్కరూ ప్రశాంతమైన జీవితం గడపటం జరుగుతుందని, కాబట్టి పోలీసుల యొక్క సేవలను మరువలేనివని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే తెలియజేశారు. సోమవారం జిల్లా ఏఆర్ హెడ్ కోటర్స్‌లో పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరవ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రేతో పాటు జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఐపీఎస్, మరియు జిల్లాలోని పోలీసు ఉన్నతాధికారులు కార్యక్రమానికి హాజరు కావడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ, జిల్లా కలెక్టర్ పోలీసుల యొక్క గౌరవ వందనం స్వీకరించడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లాలో అమరులైనటువంటి పోలీస్ కుటుంబ సభ్యులను పలకరించి వారితో మాట్లాడడం జరిగింది. అనంతరం పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులతో జిల్లా కలెక్టర్ ఎస్పీ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలీసులు ఎలాంటి కఠిన పరిస్థితుల్లోనైనా విధులు నిర్వహించడం ద్వారానే ప్రజల భద్రతకు తోడ్పాటు పడటం జరుగుతుందని కాబట్టి పోలీసుల సేవలు ఎప్పటికీ మరువలేను అని,విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలను గుర్తుకు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వారి త్యాగం మరువలేనిది. వారిని స్మరించుకోవడం మన అందరి బాధ్యత. నేర పరిశోధన, ప్రజల సంరక్షణలో పోలీసుల సేవలు ఎంతో గొప్పవి. మన కళ్ళ ముందు నిత్యం ఏ కష్టం కలిగినా ముందుగా గుర్తొచ్చేది పోలీసు, కాబట్టి వారందరికీ మర్యాద, గౌరవం, విలువ ఇవ్వాల్సిన అవసరం ఉంది. నిత్యం పోలీసులు చేస్తున్న పోరాటాలు, వీరోచిత సాహస చర్యలను మనం చూస్తున్నామని. వీరందరూ తమ కుటుంబాన్ని, వ్యక్తిగత జీవితాలను త్యాగం చేసి దేశంలోని కోట్లాది మంది ప్రజల కోసం, ఉద్యోగ నిర్వహణలో జీవితాలు అంకితం చేసిన వారందరికీ వందనం.దేశ రక్షణ కోసం అసువులు బాసిన పోలీస్ అధికారులు మరియు సిబ్బంది కి జోహార్లు. ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసులు మేల్కొని శాంతిభద్రతల పరిరక్షణ కోసం కాపలా ఉంటారన్నారు, విధి నిర్వహణలో భాగంగా అమరులైన ఎందరో పోలీస్ కుటుంబాల త్యాగాల ఫలితమే ఈరోజు మనం అనుభవిస్తున్న ఈ శాంతియుత సమాజమని, అమరులైన పోలీస్ కుటుంబాలకు ఎల్లవేళలా పోలీస్ శాఖ సహాయ సహకారాలు ఉంటాయని వారు ఎప్పటికీ కూడా పోలీస్ కుటుంబంలో సభ్యులే అన్నారు. డిఎస్పి కరుణాకర్ దేశంలో అమరులైనటువంటి పోలీసుల యొక్క పేర్లను చదివి వినిపించారు. అనంతరం అమరవీరుల స్తూపం వద్ద జిల్లా కలెక్టర్, ఎస్పీ మరియు పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు నివాళులు అర్పించారు. అమరులైన పోలీస్ కుటుంబ సభ్యులను సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.



## అస్వస్థతకు గురైన కలెక్టర్..

**ఆసిఫాబాద్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**

జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే సోమవారం అస్వస్థతకు గురయ్యారు. జిల్లాలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో..నిర్వహించిన అమరవీరుల దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అమరవీరులను స్మరించుకొని వారి ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం అమరవీరులకు నివాళులర్పిస్తున్న క్రమంలో కలెక్టర్ అస్వస్థతకు గురికావడంతో.. తన సహాయకుడు వెంటనే స్పందించి కలెక్టర్ ను పట్టుకున్నారు. పండ్ల రసం తాగిన కలెక్టర్ కాసేపు కుర్చీలో సేద తీరారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో కలెక్టర్ అస్వస్థతకు గురైనట్లు తెలుస్తోంది.

### ఆదివాసీ మహిళ
## మండల కమిటీ ఏర్పాటు



**బెజ్జూర్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**

బెజ్జూరు మండల ఆదివాసి మహిళా కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా మాజీ జెడ్పిటిసి పెంద్రం పుష్పలత, మాజీ సర్పంచ్ పెద్దల సుగుణ, అధ్యక్షురాలిగా ఏన్క అమృత, ఉపాధ్యక్షులుగా ఎలాది యశోద ,పోర్తేటి మాధవి, ప్రధాన కార్యదర్శిగా పోరితటి పద్మ ,కార్యదర్శులుగా మడవి నిర్మల ,మండిగ అమృత, కోశాధికారులుగా మడావి మమత ,ప్రచార కార్యదర్శులుగా మడే సత్తక్క, ఎర్మ లలిత, కోడప లక్ష్మి ,ఆత్రం మల్లక్క ,తాళ్ల లక్ష్మీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల ఆదివాసి నాయకులు మహిళలు పాల్గొన్నారు.

## తాగు నీటి కోసం వినతి..



**వాంకిడి, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**

కొమురం భీం జిల్లా వాంకిడి మండలం పాటగూడ గ్రామ పంచాయతీ పరిధిలో గల ఏనోలి కొలాంగూడ గ్రామానికి మిషన్ భగీరథ నీళ్లు సక్రమంగా రాకపోవడం వలన తాగు నీటికి గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని, సోమవారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారీకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అడిషనల్ కలెక్టర్ సానుకూలంగా స్పందించినటుకల బాధితులు తెలిపారు.

## రైలు ఢీకొని 170 గొర్రెలు మృతి

**చింతలమానేపల్లి, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**

కొమురం భీం జిల్లా సిర్పూర్ (టి) మండలంలో రాత్రి వర్షం పడుతున్న సమయంలో గొర్రెల కాపరులు నిద్రిస్తుండగా ఒక్కసారిగా పక్కనే ఉన్న రైల్వే పట్టాల పై గొర్రెలు, మేకలు చేరుకున్నాయి. అంతలోనే గుర్తు తెలియని రైలు ఢీకొని శీర్ష గ్రామానికి చెందిన జడ భీమయ్య అనే యజమానికి సంబంధించిన 170 గొర్రెలు, 10 మేకలు మృతి చెందాయి.

## ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన ఎస్పీ శ్రీనివాసరావు



**ఆసిఫాబాద్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**

జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్.పి. డివి శ్రీనివాస్ రావు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ల యొక్క ఎస్ఐ, సిఐలకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్.పి. డివి శ్రీనివాస్ రావు తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కరిస్తున్నామని ఆయన తెలిపారు.



## పోచమ్మ అమ్మవారికి పూజలు

**బెజ్జూర్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**

బెజ్జూర్ మండల కేంద్రంలోని పోచమ్మ అమ్మవారి పురాతన ఆలయం నుండి పోచమ్మ విగ్రహాన్ని సోమవారం ఉద్వాసన చేయడం జరిగింది. గ్రామంలోని మహిళలు, భక్తులు బాజా భజంత్రీలతో పూజారి శ్రీనివాస్ చారి, వెంకటేష్ చారి ప్రత్యేక పూజలు నిర్వహించి పోచమ్మ అమ్మవారిని, పోతరాజుని,వినాయకుడు తదితర విగ్రహాలను భీమన్న ఆలయం ప్రాంగణంలో ప్రతిష్ఠాపన చేశారు. ఆలయ నిర్మాణం పూర్తి కాగానే నూతన ఆలయంలో గ్రామ పోచమ్మ అమ్మవారిని ప్రతిష్ఠాపన చేయడం జరుగుతుందని ఆలయ నిర్మాణం కోసం గ్రామస్తులు సహకరించాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి కృషి



### కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా

**కాజగ్‌నగర్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారుల సమన్వయంతో కృషి చేయడం జరుగుతుందని కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా అన్నారు. సోమవారం మండల కేంద్రంలో గల సబ్ కలెక్టర్ కార్యాలయంలో అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారుల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో 8 భూ సంబంధిత, 3 ఆహార భద్రత, 5 పెన్షన్, 7 ఇతర దరఖాస్తులు అందాయని, వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

### బలేక్ వ్యూ రెస్టారెంట్
## నిర్వహణకు దరఖాస్తుల ఆహ్వానం

**ఆసిఫాబాద్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**

కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా ఆసిఫాబాద్ మండలం అడ ప్రాజెక్టు వద్ద లేక్ వ్యూ రెస్టారెంట్ నిర్వహించేందుకు అర్హత, ఆసక్తి గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ-ఉట్నూరు ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు. హోటల్ మేనేజ్మెంట్ లో డిగ్రీ / డిప్లొమా పూర్తి చేసి ఉండాలని, / ప్రముఖ రెస్టారెంట్లో కుక్గా పని చేసిన అనుభవం ఉండాలని, రెస్టారెంట్ ఫుడ్ ఐటమ్స్ వండటం వచ్చి ఉండాలని, 18-35 సంవత్సరాల మధ్య వయసు కలిగిన ఉండాలని, గిరిజనులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆసక్తి, అర్హత గల గిరిజన అభ్యర్థులు ఈ నెల 28వ తేదీ లోగా ఉట్నూర్లోని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ పరిధిలో గల గిరిజన శిక్షణ ఉపాధి కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ప్రభాత సమాచారం Digital Edition
తెలంగాణ తెలుగు దినపత్రిక
నిర్మల్ జిల్లా వార్తలు
PRABHATHA SAMACHARAM
TELANGANA TELUGU DAILY



## సోయా కొనుగోళ్లు ప్రారంభం

**కుభీర్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రమైన కుభీర్ వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో సోమవారం ప్రైవేట్ వ్యాపారులచే సోయా బిట్ కొనుగోళ్లు చేపట్టడం జరిగింది. మండలంలో ఉన్న ఆయా గ్రామాల రైతులకు సంబంధించిన పంటలను మార్కెట్ తీసుకువచ్చి మద్దతు ధర పొందేలా చూస్తామని వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి గంగన్న అన్నారు. ఈకోనుగోల్లో వ్యాపారులు హాజరై వేలం పాట పదగా క్వాంటల సోయకు రూ.4350 ధర ఇవ్వడం జరిగింది. దింతో ప్రతి రోజు రైతులు ఉదయం సమయంలో తాము పండించిన సోయా పంటను వ్యవసాయ మార్కెట్ కు ఉదయం 10గంటలకు తమ సరుకును తీసుకువస్తే వ్యాపారులు కొనుగోళ్లు చేపడతారని అన్నారు. ఈకార్యక్రమంలో వ్యాపారవేత్తలు నిలేష్, గజనంద్, రఫీక్, నారాయణ, రైతులు ఉన్నారు.

## సమస్యలను త్వరగా పరిష్కరించాలి




**దిలావర్‌పూర్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**
దిలావర్పూర్ మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల విభాగాన్ని తహసీల్దార్ స్వాతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయా గ్రామాల ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. మండలంలో నెలకొని ఉన్న సమస్యలను త్వరగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఎమ్మార్వో ఆదేశించారు. ఇందులో ఎంపీడీవో అరుణ రాణి, ఎంపీవో గోవర్ధన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మానవత ధృక్పథంతో గొర్రెలు విరాళం



**సారంగాపూర్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**
మండలంలోని రామ్ సింగ్ తండాలో గురువారం పిడుగుపడి 70 గొర్రెలు మృతిచెందాయి విషయం తెలుసుకున్న చుట్టుపక్క గ్రామలకు చెందిన గొత్తి పెంపకం దారులు సోమవారం 40 గొర్రెలను బాధిత రైతు చౌహాన్ వినేశ్ కు విరాళంగా అందజేసి మానవత్వం చాటు కున్నారు. గ్రామస్తులు మాట్లాడుతూ..పిడుగు పడి నష్టం వాటిల్లిన రైతుకు గొర్రెలు విరాళంగా అందించిన వారికి పేరుపేరునా కృతజ్ఞతలు చెప్పారు. మరింతమంది దాతలు ముందుకువచ్చి బాధిత రైతును ఆదుకోవాలని కోరారు.

## పోలీసు అమరుల త్యాగం మరువలేనిది

**ఖానాపూర్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**
పోలీసుల త్యాగం మరువలేనిదని నిర్మల్ డీఎస్పీ గంగారెడ్డి అన్నారు. సోమవారం పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖానాపూర్ పట్టణంలోని స్టేషన్లో పోలీస్ అమరులకు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. ప్రజల క్షేమం కోసం పోలీసులు నిరంతరం కఠినమైన విధులు నిర్వహిస్తున్నారన్నారు. సీఐ సైదారావ్, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

### ధాన్యం కొనుగోలు కేంద్రాలను
## సద్వినియోగం చేసుకోవాలి



### ఎమ్మెల్యే రామారావు పటేల్

**ముథోల్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**
రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నా రు. సోమవారం ముథోల్ మండలంలోని ఎడ్‌బిడ్ గ్రామంలో ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉండేదుకు ప్రభుత్వం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుంద న్నారు. క్వింటాల్ ఏ గ్రేడ్ వరి రకం ధాన్యానికి రూ. 2320, బి గ్రేడ్ క్వింటాల్ వరి రకం ధాన్యానికి రూ2300 ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ తీగల వెంకటేష్ గౌడ్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ సురేందర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి నర్సా గౌడ్ బిజెపి నాయకులు గ్రామాల సర్పంచ్లు ఎంపీటీసీలు కార్యకర్తల తదితరులున్నారు.



### జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్‌ను అభినందించిన
## కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**
అటల్ పెన్షన్ యోజన పథకం 2023-24 సంవత్సరంలో జూలై, సెప్టెంబర్ నెలల మధ్య త్రైమాసికంలో జిల్లాలోని అన్ని బ్యాంకుల ద్వారా 2000 పైగా దరఖాస్తులు స్వీకరించి లక్ష్యాన్ని పూర్తి చేసినందుకుగాను, కేంద్ర ప్రభుత్వపు పిఎఫ్ఆర్ డీఏ నుంచి అవార్డ్ ఆఫ్ ఎక్సిలెన్స్ ను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సోమవారం కలెక్టరేట్ లోని తన చాంబర్లో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ గోపాల్‌కు అందించారు. కలెక్టర్ మాట్లాడుతూ నిర్దేశిత లక్ష్యాన్ని పూర్తి చేసి అవార్డు పొందినందుకుగాను జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్‌ను అభినందించారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరే విధంగా మరింత ఉత్సాహంతో పనిచేసి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించి, శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్సీ ఓటరు జాబితాలో పేర్లను నమోదు చేసుకోవాలి

**నిర్మల్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**
ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరు తమ పేరును నమోదు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం హైదరాబాదులోని రాష్ట్ర ప్రధాన ఎన్నికల కార్యాలయం నుంచి ఎమ్మెల్సీ ఎన్నికలు జరగబోవు జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అన్ని అర్హతలు ఉన్న ఉపాధ్యాయులు, పట్టభద్రులు నవంబర్ 6వ తేదీ లోపు ఓటరు జాబితాలో తమ పేరు నమోదు చేసుకునే విధంగా విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ఓటరు నమోదు కొరకై తీసుకుంటున్న చర్యలను జిల్లాల వారిగా సమీక్షించారు. స్వీప్ ఆధ్వర్యంలో ఓటర్ నమోదు సంఖ్య పెంచేందుకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ అధికారులతో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ప్రతి ఒక అధికారి



ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు జాబితాలో అర్హులైన వారు తమ పేరును నమోదు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. స్వీప్ ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. రోజువారీగా ఓటరు జాబితాలో నమోదు చేసుకుంటున్న వారి వివరాలు, ఏవైనా కారణాల చేత ఓటరు జాబితాలో పేరును తిరస్కరించినట్లయితే వాటి వివరాలను తమకు అందజేయాల్సిందిగా ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలల్లో ఉపాధ్యాయులకు ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేసుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డిఆర్ఓ భుజంగ్ రావ్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్, డిఆర్డిఓ విజయలక్ష్మి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అమరుల త్యాగం వెలకట్టలేనివి



### నిర్మల్ ఎస్పీ జానకి షర్మిల

**నిర్మల్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**
అమరవీరుల త్యాగాలు వెలకట్ట లేనివని, వారి త్యాగఫలమే నేటి మన స్వాతంత్ర్యం అని ఎస్పీ జానకి షర్మిల ఉద్ఘాటించారు. పోలీసు అమర వీరుల త్యాగాలు మరువలేనివని జిల్లా ఎస్పీ జానకి షర్మిల అన్నారు. సోమవారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాల యంలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. అమరవీరుల స్తూపానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎస్పీ మాట్లాడుతూ, దేశ సరిహద్దు భద్రతలో సైనికుడు ఎంత కీలకమో, రాష్ట్ర భద్రతలో పోలీసు కూడా అంతే కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## భైంసాలో దంచి కొట్టిన వాన

**భైంసా, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**
భైంసా పట్టణంలో సోమవారం మధ్యాహ్నం వర్షం దంచి కొట్టింది. భైంసాలో వారాంతపు సంత సోమవారం కాగా, ముధోల్ తాలూకా పలు గ్రామాల నుండి, మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల నుంచి కూరగాయల వ్యాపారులు రాగా వారి దుకాణ సముదాయాలు కాస్త వరద నీటితో ముద్దయిపోయాయి. మార్కెట్ గంజ్ యార్డులో కొద్ది పాటి సోయా సైతం వరద నీటితో ముద్దయి పోయింది. చిరు వ్యాపారుల దుకాణ సముదాయాలు చిందర వందరగా మారాయి. దాదాపు గంటపాటు భారీ వర్షం నమోదు అయింది.

## తైక్వాండో రాష్ట్ర పరిశీలకుడిగా ఖానాపూర్ వాసి



**ఖానాపూర్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**
ఈ నెల 23 నుంచి 25 వరకు జోగులాంబ గద్వాల జిల్లాలో నిర్వహించే 68వ రాష్ట్రస్థాయి అండర్-17 బాలబాలికల తైక్వాండో పోటీలకు రాష్ట్ర పరిశీలకుడిగా రామారావు సోమవారం నియమితులయ్యారు. ఖానాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో పీడీగా విధులు నిర్వహిస్తున్న ఈయన పోటీల పరిశీలకుడిగా నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి రాంరెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు అభినందనలు తెలిపారు.



## సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

### నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**
ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, పింఛన్లు, ధరణి, భూ సమస్యలు, రెండు పడక గదుల ఇండ్లు వంటి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు తమ అర్జీలను సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులను నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు, సీఎం ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శాఖల వారీగా ప్రజావాణి కార్యక్రమమంలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించినప్పుడు వాటికి సంబంధించిన వివరాలను క్లుప్తంగా రిమార్కుల విభాగంలో పొందుపరుచాలని ఆదేశించారు. దరఖాస్తుదారులకు పరిష్కారానికి సంబంధించిన వివరాలను అందజేయాలన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి జన సురక్ష యోజన పథకంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ పథకం వల్ల కలిగే లాభాలను గురించి ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలన్నారు. అర్హులైన లబ్ధిదారులంతా పిఎం విశ్వకర్మ పథకానికి అధిక సంఖ్యలో దరఖాస్తులు చేసుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు. ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వీలైనంత ఎక్కువమందిని తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాల్సిందిగా తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డిఆర్ఓ భుజంగ్ రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులకు నిధులు



**నర్సాపూర్ (జి) అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**
నర్సాపూర్ (జి) మండలంలోని చాక్పల్లి గ్రామంలో ఈద్గా ప్రహరి గోడ నిర్మాణం కొరకు రూ. 1 లక్షయాభై వేలు, బూరుగుపల్లి గ్రామంలోని సీసీ రోడ్డు నిర్మాణం కొరకు రూ. 1 లక్ష 50 వేలు మంజూరైనట్లు ముథోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి తెలిపారు. మంజూరైన ప్రొసీడింగ్ కాపీలను సోమవారం ఆయా గ్రామ ప్రజలకు అందజేశారు. నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్కకు ధన్యవాదాలు తెలిపారు.

# విద్యార్థుల కోసం ఓపెన్ హౌస్ ప్రదర్శన

**కాగజ్‌నగర్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**
కాగజ్‌నగర్ టౌన్ పోలీస్ స్టేషన్ లో సోమవారం స్తానిక వివేకానంద జూనియర్ కాలేజ్ విద్యార్థులకు పోలీస్ అమర వీరుల దినోత్సవం సందర్భంగా కాగజ్‌నగర్ పోలీసుల ఆధ్వర్యంలో చట్టాలు, ఆయుధాలపై అవగాహన కల్పించడం జరిగింది. విద్యార్థులకు పోలీసుల హౌస్ ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టౌన్ సీఐ తుత్తూరు శంకరయ్య విద్యార్థులతో మాట్లాడుతూ.. శాంతిభద్రతలు కాపాడటం కోసం పోలీస్ డిపార్ట్‌మెంట్ ఎంతో కృషి చేస్తుందని అన్నారు. పోలీస్ వేసుకున్న యూనిఫామ్ పోలీస్ గౌరవం అయితే.. చేతిలో పట్టుకునే ఆయుధమే పోలీస్ కు బలమని అన్నారు. పోలీసులు వాడే ఆయుధాలతో పాటు అనేక పరికరాలు.. ఎలా ఉంటాయి. అవి ఎలా పనిచేస్తాయనేది తెలుసుకోవాలని చాలా మందికి ఆసక్తి ఉంటుంది. వారి కోసమే పోలీసు స్టేషన్‌లో ఓపెన్ హౌస్ ప్రదర్శన ఏర్పాటు చేశామన్నారు. పోలీసులు వాడే ఆయుధాలు, కవచాలు, ఆధునిక సాంకేతిక పరికరాలను ప్రదర్శించి శాంతిభద్రతల పరిరక్షణతో పాటు కేసుల దర్యాప్తులో.. పోలీసులు ఉపయోగించే ఆయుధాలు, రక్షణ పరికరాలను వివరించారు. ఆయుధాలతో పాటు వాటి విడి భాగాలు, డ్రాగన్ లైట్, ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ నెట్‌వర్క్ సిస్టమ్, కమ్యూనికేషన్ మ్యాన్ ప్యాక్ సెట్‌ల పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పోలీస్ వ్యవస్థ ప్రజలకు



రక్షణ కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తున్నట్టు తెలిపారు. ఎస్ఐ, పోలీస్ సిబ్బంది విధులు గురించి, రికార్డు ల గురించి, నేరం జరిగిన సమయంలో వివిధ సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ ఫస్ట్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ నమోదు, దర్యాప్తు, విచారణ నిందితులను పట్టుకోవడం వారిని గౌరవ కోర్టు ముందు హాజరు పరచడం, వారికి శిక్షల గురించి వివరించారు. కార్యక్రమంలో కాగజ్‌నగర్ టౌన్ సీఐ శంకరయ్య, టౌన్ ఎస్ఐ లు ధీకొండ రమేష్, సుధాకర్, పీఎస్ఐ అనిల్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫిర్యాదుకు స్పందించిన ఏఈ



**బెల్లంపల్లి, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఏరియాలో అడ్వకేట్ గా పనిచేస్తున్న చంద్రకాంత్ తమ ఇంటి వద్ద కరెంట్ వైర్లకు చెట్ల కొమ్మలు తగిలి తరచూ కరెంటు పోతుందని చేసిన ఫిర్యాదుకు స్పందిస్తు నూతనంగా ఏఈగా బాధ్యతలు స్వీకరించిన మల్లేశం సంఘటన స్థలం చేరుకొని యుద్ధ ప్రాతిపదికన సమస్యను పరిష్కరించడానికి సోమవారం విచారణ చేపట్టారు. విధి నిర్వహణలో ఏఈ పనితీరును ఫిర్యాదుదారుడు కొనియాడారు.

# నిరుపేదలకు 40 బ్లాంకెట్స్, బియ్యం పంపిణీ



**ఆసిఫాబాద్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**
పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా కాగజ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రేగులగూడ గ్రామంలో రూరల్ సిఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామంలోని సుమారు 40 కుటుంబాల నిరుపేదలకు 40 బ్లాంకెట్స్, మూడు క్వింటాళ్ల బియ్యం, ఇతర, సామగ్రి సామాను అందజేశారు. సిఐ మాట్లాడుతూ పోలీసులు విధి నిర్వహణతో పాటు ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతారని, విధి నిర్వహణలో ప్రాణాల సైతం లెక్కచేయకుండా విధులు నిర్వర్తిస్తారని , ఎల్లవేళలా ప్రజాక్షేమం కోసం ప్రయత్నిస్తారని తెలియజేశారు. ఎవరికైనా ఏదైనా సమస్య ఉంటే పోలీసులను సంప్రదించాలని ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకూడదని తెలియజేశారు. కార్యక్రమంలో కాగజ్‌నగర్‌రూరల్ ఎస్సై మహేందర్, పోలీస్ స్టేషన్ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి : ఏసీపీ రవికుమార్



**మందమర్రి, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**
మందమర్రి పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివని బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ అన్నారు. మందమర్రి పట్టణ సర్కిల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐ శశిధర్ రెడ్డి నేతృత్వంలో ఏర్పాటు చేసిన సంస్మరణ దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ పాల్గొన్నారు. ముందుగా పోలీస్ గౌరవవందనం తీసుకున్నారు. సంఘ విద్రోహ శక్తులచే పోరాడి అసువులు బాసిన అమరవీరుల పేర్లను స్మరించుకుంటూ స్థూపం వద్ద నివాళులు అర్పించారు. సిబ్బంది నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏసీపీ రవి కుమార్ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల త్యాగలు మరువలేనివని, విధి నిర్వహణలో తమ ప్రాణాలను త్యాగం చేసిన పోలీసులను స్మరిస్తూ అమరవీరులకు నివాళులర్పించారు. పోలీసు అమరవీరుల వారి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని, దేశ రక్షణలో కుటుంబం, ప్రాణం కంటే విధి నిర్వహణ గొప్పదని చాటిన అమరుల త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. సంస్మరణ దినోత్సవం రోజున మృతి చెందిన పోలీసు కుటుంబాల సభ్యులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. తీవ్రవాదం ఎక్కువగా ఉన్న సమయంలో అమరులు చేసిన ప్రాణత్యాగం ఫలితంగా ఈ రోజు ప్రజలందరూ స్వేచ్ఛగా ఉన్నారని గుర్తుచేశారు. అనంతరం పోలీస్ క్వార్టర్స్ ఆవరణలో వాలీబాల్ కోర్టు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి బెల్లంపల్లి సబ్ డివిజన్ సీఐలు, ఎస్సైలు మందమర్రి, దేవపూర్, కాసిపెట్, రామకృష్ణ పూర్ తోపాటుగా మందమర్రి సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు.

### బాసరలో భారీ

## కొండచిలువ కలకలం




**బాసర, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**
బాసర మండల కేంద్రంలోని గణేష్ నగర్ కాలనీలో ఓ భారీ కొండచిలువ కొండపై నుండి దిగివచ్చి గణేష్ నగర్ కాలనీలోని ఓ ఇంట్లో చొరబడింది. ఈ ఘటనను గమనించిన స్థానికులు పాములు పట్టుకునే ఫయాజ్ ను పిలిపించి కొండచిలువను పట్టించుకున్నారు. ఇంటి యజమానితో పాటు పలువురు ఊపిరి పిలుస్తున్నారు. ఈ నేపథ్యంలో గణేష్ నగర్ కాలనీవాసులు భయభ్రాంతులకు గురయ్యారు. అనంతరం భారీ కొండచిలువను పట్టించిన ఫయాజ్ అనే వ్యక్తి అటవీ అధికారులకు అప్పగించడంతో, కొండచిలువను పట్టుకోవడం ఔరా అనిపించే విధంగా కాలనీవాసులు ఫయాజ్‌ని అభి నందించారు.

### ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా

## 92వ రోజుకు చేరిన రిలే దీక్ష

**దిలావర్‌పూర్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా దిలావర్పూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీకి నిరసనగా రైతులు చేపట్టిన రిలే దీక్ష సోమవారం 92 వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా గ్రామస్తులు, ఫ్యాక్టరీ నిర్మాణ వ్యతిరేక జేఏసీ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ఫ్యాక్టరీని నిర్మిస్తే దీక్ష తీవ్రతరం చేస్తామని, వెంటనే ప్రభుత్వం స్పందించి ఫ్యాక్టరీని ఇక్కడ నుండి తరలించాలని డిమాండ్ చేశారు.



# గుర్తింపు సంఘం ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

**బెల్లంపల్లి, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**
సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు అసెంబ్లీ ఎన్నికలు జరి గి 10 నెలలు గడుస్తున్న ఎన్నికల సందర్భంగా కాంట్రాక్ట్ కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలు హామీలు ఇంత వరకు కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదని సింగరేణి కాలర్స్ లేబర్ యూనియన్ టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి మని రామ్ సింగ్ తెలిపారు అలాగే సింగరేణిలో పనిచేస్తున్న సు మారు 25 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులకు చాలీచాలని వేతనాలతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు తెలంగాణ రాష్ట్రం వస్తే మా వేతనాలు పెరుగుతాయని పర్మిట్ చేస్తారని ఆశించిన సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు గతంలో పాలిం చిన టిఆర్ఎస్ ప్రభుత్వం మొండి చేయి చూపింది కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కాంగ్రెస్ ప్రభుత్వం హయాం లోనైనా సింగరేణి లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఔట్సోర్సింగ్ కార్మికులకు గుర్తించుకోవాలని కోరారు. టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కాంట్రాక్ట్ కార్మికుల యొక్క హక్కుల కోసం 18 రోజుల సమ్మె లో పాల్గొని నష్టపోయిన కాంట్రాక్ట్ కార్మికు లు నిరాశ నిస్పృహలో ఉన్న నేపథ్యంలో సీఎం సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారి వేతనాల పెంపు కనీసం నెలకు 26000 తగ్గకుండా జీవో చేయాలని వారికి వేతనాల పెంపు కూల్ ఇండియాలో అమలవుతున్న ఫస్ట్ క్యాటగిరి వేతనాలను



ఇప్పించే విధంగా చర్యలు తీసుకో నీ కాంట్రాక్ట్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలన్నారు. సమావేశంలో మణిరామ్ నారాయణ, మల్లయ్య, పుల్లూరు భూషణ్ మాసాడి గోపాల్ బి సత్యనారాయణ డి పోశం కొంతం యాదగిరి ఎండి హసన్ నవీన్ పాండే ఓదేలు గార్లు పాల్గొన్నారు.



## కలెక్టర్‌ను కలిసిన టీఎన్జీవోస్

**ఆదిలాబాద్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**
జిల్లా కలెక్టర్ రాజార్షిషా ను ఆయన కార్యాలయంలో జిల్లా టీఎన్జీవోస్ కమిటీ సభ్యులు సోమవారం మర్యా దపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉద్యో గుల సమస్యల తో పాటు కారుణ్య నియామకాలు త్వర గా చేపట్టాలని కలెక్టర్‌ను కోరారు. ఈ విషయాలపై కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు అశోక్, నవీన్ కుమార్ తెలిపారు.

## విద్యార్థుల్లో పఠన సామర్థ్యం పెంపొందించాలి




**మంచిర్యాల, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**
విద్యార్థుల్లో పఠన సామర్థ్యం పెంపొందించాలని అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు. సోమ వారం పడ్తన్‌పల్లి పాఠశాలలో రూమ్ టూ రీడ్ ఇండి యా వారు ఏర్పాటు చేసిన మోడల్ లైబ్రరీని ప్రారం భించారు. ఆయన మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలో విద్యార్థుల్లో చదవడం అలవాటు చేయడం ద్వారా వారిని స్వతంత్ర పాఠకులుగా తీర్చిదిద్దేందుకు జిల్లాలో రూమ్ టూ రీడ్ ఇండియా ట్రస్టు, యుఎస్ఎఐడీ సహ కారంతో ప్రతీ మండలంలో ఒక మోడల్ లైబ్రరీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ లైబ్రరీలో కథ పుస్తకా లు, పఠన సామగ్రి ద్వారా విద్యా సామర్థ్యాలు పెరుగు తాయన్నారు. తల్లిదండ్రులు వారి ఇంటి వద్ద మంచి విలువలతో కూడిన విద్యాభ్యాసం అందించాలని తెలి పారు. డీఈవో యాదయ్య, రూమ్ టూ రీడ్ తెలంగాణ స్టేట్ మేనేజర్ నరసింహాచారి, జిల్లా వయోజన విద్యా ధికారి పురుషోత్తం నాయక్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దుర్గా ప్రసాద్, సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారులు చౌదరి, సత్యనారాయణమూర్తి, తహసీల్దార్ శ్రీనివాస రావు, ఎంఈవో పోచయ్య, ప్రధానోపాధ్యాయుడు హనుమాండ్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు కలిగి ఉండాలి



**మంచిర్యాల, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**
వచ్చే ఏడాది జరిగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సం దర్భంగా ప్రతీ ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి బండి రమేష్ కోరారు. నస్పూర్, తీగల్‌పహాడ్, సీతారాంపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలు, కస్తూర్బా విద్యాలయంలో సోమవారం ఓటరు నమోదు దరఖాస్తు ఫారాలను ఉపాధ్యాయులకు అందించారు. రాబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కు ఉపాధ్యాయులందరూ తప్పని సరిగా ఓటు నమోదు చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఈ 22న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరిం చి నిరసన చెప్పాలన్నారు. తపస్ మండల అధ్యక్షుడు వెంకటరమణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలను సందర్శించిన హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ టీం

**ఇచ్చోడ, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**
ఇచ్చోడ గిరిజన ఆశ్రమ పాఠశాల కళాశాలను హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ టీం సభ్యులు సందర్శిం చారు. ఈ సందర్భంగా టీం సభ్యులు కేంద్రం ప్రభుత్వం తీసుకొచ్చిన పని ప్రదేశంలో వేధింపుల నిరోధక చట్టం కమిటీ ఏర్పాటు, రికార్డులు, మెయింటైన్ చట్టాల అమలు గురించి పాఠశాల, కళాశాల సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ వ్యవస్థా పక జాతీయ అధ్యక్షులు డాక్టర్ బి దాసు, రంగారెడ్డి జిల్లా హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షురాలు ప్రసన్న కుమారి, జిల్లా అధ్యక్షులు రమణ, జిల్లా ఉపాధ్యక్షులు సత్య నారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి అమృత్ కుమార్ పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించే దిశగా చర్యలు



### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**
ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థా యిలో పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరు గుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశంలో బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి హరికృష్ణతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరిం చారు. చెన్నూర్ మండల కేంద్రానికి చెందిన కోరల్ల శ్వేత తాను ఎల్లక్కపేట శివారులో పట్టా భూమి కలిగి ఉన్నానని, ధరణి రికార్డులలో ఇట్టి భూమి అసైన్డ్ భూమిగా చూపుతోం దని, ఈ విషయమై న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బహుజన్ ముక్తి పార్టీ జిల్లా అధ్యక్షుడు మొయ్యి వేణుగోపాల్ తన దరఖాస్తులో మందమర్రి పట్టణంలో డా. బి.ఆర్. అంబేద్కర్ భవనం కొరకు కేటాయించిన భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని, ఇట్టి భూమి కబ్జాలకు గురి కాకుండా ప్రహరీగోడ నిర్మించాలని కోరారు. కాసిపేట మండలం పెద్ద ధర్మారం గ్రామానికి చెందిన సంకూరి రాజలింగు తనకు కాసిపేట శివారులో ఉన్న పట్టా భూమి మామిడిగూడ చెరువులో ముంపుకు గురైనట్లుగా ఆన్లైన్లో చూపుతోందని, ఈ పొరపాటును సవరిం చాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జన్నారం మండలం పొనకల్ సెక్టార్ గోండుగూడ అంగన్ వాడి కేంద్రంలో సహాయకురాలిగా ఉన్న డి. నాగమణి తాను 5 సంవత్సరాలుగా ఇదే కేంద్రంలో పని చేస్తున్నానని, తనను ధర్మారం అంగన్వాడి కేంద్రానికి బదిలీ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. లక్షెట్టిపేట ఇటిక్యాల గ్రామానికి చెందిన బుద్దే పోచయ్య తాను ఉంటున్న ఇల్లు తన పూర్వీకుల నుండి సంక్రమించిందని, ఇట్టి ఇల్లు గల భూమి ఆబాదిలో ఉన్నట్లుగా ధ్రువీకరణ పత్రం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్-టి మం డలం రైల్వేకాలనీకి చెందిన మల్కరి లక్ష్మి తన అత్తమ్మ తాం డూర్ తహసిల్దార్ కార్యాలయంలో వి.ఆర్.ఏ. గా విధులు నిర్వహిస్తున్న సమయంలో అనారోగ్య రీత్యా మృతి చెందారని, తన భర్త కూడా మృతి చెందారని, ఎవరు లేకపోవడంతో తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నానని, తనకు వారసత్వంగా అట్టి వి.ఆర్.ఏ. ఉద్యోగం ఇప్పించి ఆదుకో వాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తిలక్ స్టేడియం ముందు ముక్కు మూసుకోవాల్సిందే..



**బెల్లంపల్లి, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని తిలక్ స్టేడియం ముందు వ్యర్థ పదార్థాల వల్ల స్విమ్మింగ్ పూల్‌లోని పాఠశాలల విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారని స్థానికులు సోమ వారం ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా నిత్యం వ్యాయామ రీత్యా స్టేడియంకు హాజరయ్యే వృద్ధులు, మహిళలు చిన్నపిల్లలు రోగాల బారిన పడే ప్రమాదం ఉందని, ఈ విషయంపై మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

## ప్రాణం తీసిన కోతులు..

### కిందపడి మహిళ మృతి

**ఖానాపూర్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**
అడవులు అంతరించిపోతున్న తరుణంలో వానరులు జనవాసంలో చేరి వృద్ధులు, పిల్లలు అనే తేడాలే కుండా దాడికి పలుపడుతున్నాయి. నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్ట ణంలో కోతుల దాడిలో ఓ మహిళ మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. వివరాలకై ఖానాపూర్ పట్టణంలోని విద్యానగర్ కాలానికి చెందిన బొంగోని లక్ష్మీ (52) గల మహిళ తన ఇంటిముందు కూర్చుండి ఉండగా ఒకేసా రిగా గుంపుగా కోతులు మహిళ లక్ష్మి మీదికి రాగానే భయంతో ఇంట్లోకి వెళ్లే సమయంలో కింద పడడంతో తలకు తీవ్రమైన గాయాలు కావడంతో కోమాలోకి వెళ్ళి పోవడంతో హుటాహుటిన గాయాలైన ఆమెను ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలి పారు. మృతిరాలకు ఇద్దరు కూతుర్లు, కొడుకు ఉన్నారు.

## ముగ్గురికి జైలుశిక్ష

**బెల్లంపల్లి, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో దొంగతనం కేసులో ఇద్ద రికీ రెండు సంవత్సరాల జైలు శిక్ష పడింది. వివరాలు ఇలా ఉన్నాయి. అక్టోబర్ 19,2022న పట్టణం హను మాన్ గుడిలో మహమ్మద్ బద్రుదుద్దీన్, సయ్యద్ సికిం దర్ హలీలకి ఇవాళ బెల్లంపల్లి సివిల్ కోర్టు జడ్జి ముఖేష్ ఒక్కొక్కరికి రెండు సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించారు. నిందితులు గుడి తాళం పగలగొట్టి 4 నాలుగు తులాల వెండి హారం, 20 తులాల రెండు వెండి కెరటాలు, రూ.800 నగదును ఎత్తుకెళ్లినట్లు శ్రీరామ్ బట్ల హరీష్ శర్మ బెల్లంపల్లి టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇచ్చాడు. అప్పటి ఎస్సైచీ ఆంజనేయులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. బెల్లంపల్లికి చెందిన మహ్మద్ బద్రుద్దీన్, కాగజ్ నగర్ కు చెందిన సయ్యద్ సికిందర్ అలి చేసిన నేరం రుజువు కావడంతో న్యాయ మూర్తి వారికి రెండు సంవత్సరాల జైలు శిక్షతోపాటు రూ.50 వేల జరిమానా విధించారని ఎస్‌హెచ్ఓ మహేం దర్ తెలిపారు. చౌడేశ్వరిలోని హైటెక్ వైన్షాప్‌లో చోరీ కేసులో ఒకరికి ఏడాది జైలు శిక్ష విధించారు. గుండేటి రాకేష్ చోరీ చేసి వైన్ షాప్ తాళం పగల గొట్టి షాప్ కౌంటర్‌లో ఉన్న సుమా రు రూ. 53,000, రూ.7,000 విలువగల వైన్ కాటన్ బాక్స్, వాటి విలువ రూ.60,000 వాటిని ఎత్తుకెళ్లాడు. నేరం రుజువు కావడంతో గుండేటి రాకేష్ కి ఏడాది పాటు జైలు శిక్ష రూ.50 వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి ముఖేష్ తీర్పు వెల్లడించినట్లు టూ టౌన్ ఎస్‌హెచ్ఓ మహేందర్ తెలిపారు.

## 24న మినీ జాబ్ మేళా...

**మంచిర్యాల, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని ఐ.టి.ఐ. కళాశాల ఆవరణలో ఈ నెల 24వ తేదీ ఉదయం 11 గం॥లకు మినీ జాబ్మెళా నిర్వ హించడం జరుగుతుందని జిల్లా ఉపాధికల్పన అధికారి రజనికిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్-మంచిర్యాల సంస్థలో ఖాళీ గా ఉన్న 40 బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ పోస్టుల ను భర్తీ చేయడం జరుగుతుందని, అభ్యర్థులు డిగ్రీ పూర్తి చేసి18-30 సం॥మధ్య వయస్సు కలిగి ఉండాలన్నారు.

# ప్రభాత సమాచారం

## 23న రాజాసాబ్ ట్రీట్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న మూవీ రాజా సాబ్. భలే భలే మొగాడివోయ్ ఫేమ్ మారుతి దర్శకత్వంలో ఈ సినిమా వస్తుండగా.. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నాడు. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ సాలిడ్ అప్‌డేట్ ఇచ్చారు. అక్టోబర్ 23న రెబల్ స్టార్ ప్రభాస్ బర్త్‌డే కానుకగా రాజా సాబ్ నుంచి క్రేజీ అప్‌డేట్ ఉండబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా మూవీ నుంచి ప్రభాస్ కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ పోస్టర్‌లో ప్రభాస్ గళ్ళ కోటు, నల్ల ప్యాంటు.. లోపల టీ షర్ట్‌తో అదిరిపోయాడు. సినిమాలో ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు.



# MOVIE TIME

## ఆ కేసును క్వాష్ చేయండి..

### ఏపీ హై కోర్టులో బన్నీ పిటిషన్



టాలీవుడ్ హీరో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఏపీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో నంద్యాలలో ఆయనపై నమోదైన కేసు విషయంలో ఈ పిటిషన్ దాఖలు చేశారు. తనపై నమోదైన కేసును క్వాష్ చేయాలని అల్లు అర్జున్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన ధర్మాసనం మంగళవారం విచారణకు వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. ఏపీ అసెంబ్లీ ఎన్నికల వేళ నంద్యాల శాసనసభ వైసీపీ అభ్యర్థి శిల్పా రవిచంద్ర కిశోర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఆయన ఇంటికి ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ వెళ్లిన విషయం తెలిసిందే. ఆయన్ను చూసేందుకు అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. అయితే ముందస్తు అనుమతి లేకుండా నంద్యాలలో అల్లు అర్జున్, శిల్పా రవి ర్యాలీ నిర్వహించారంటూ పోలీసులకు రిటర్నింగ్ అధికారి ఫిర్యాదు చేశారు. ఆర్వో ఫిర్యాదు ఆధారంగా పోలీసులు అల్లు అర్జున్, శిల్పా రవిలపై కేసు నమోదు చేశారు. ఐపీసీ సెక్షన్ 188 కింద ఈ కేసు నమోదు చేశారు. క్రైమ్ నంబర్ 71/2024గా కేసు రిజిస్టర్ చేసినట్టు సమాచారం.




## పద్మగా సలోనీ

టాలీవుడ్ భామ సలోనీ చాలా రోజులకు తెరపై కనిపించబోతుంది. ఆమె కీలక పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం మట్కా. వరుణ్ తేజ్ కథానాయకుడిగా నటించిన ఈ చిత్రం నుంచి తాజాగా సలోని ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ చిత్రంలో సలోని పద్మ అనే పాత్రలో నటించనున్నట్లు చిత్రబృందం తెలిపింది. మెగా హీరో వరుణ్ తేజ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమాకు పలాస 1978 సినిమా ఫేం కరుణ కుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. విజేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తుంది. ఈ సినిమాను నవంబర్ 14న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రబృందం ఇప్పటికే ప్రకటించింది.



## పెళ్లి పనుల్లో శోభితా ధూళిపాళ్ల

తెలుగు నటి శోభితా ధూళిపాళ్ల తన పెళ్లి పనులు మొదలుపెట్టింది. టాలీవుడ్ నటుడు నాగచైతన్య- శోభితా ధూళిపాళ్ల త్వరలో పెళ్లి పీటలు ఎక్కనున్న విషయం తెలిసిందే. సమంతతో విడిపోయిన అనంతరం చైతూ శోభితాతో ప్రేమలో పడ్డాడు. రీసెంట్‌గా వీరి ఎంగేజ్‌మెంట్ కూడా జరిగింది. నవంబర్‌లో వీరి పెళ్లి జరుగనున్నట్లు సమాచారం. ఇదిలావుంటే తన పెళ్లికి సంబంధించి ఇప్పటి నుంచే పనులు మొదలుపెట్టింది ఈ భామ. తాజాగా తన హల్దీ వేడుక కోసం కుటుంబ సభ్యులతో కలిసి వైజాగ్‌లోని తన ఇంట్లో పసుపు దంచుతున్న ఫొటోలను సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. ప్రస్తుతం ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అయితే పసుపు దంచడం దగ్గరికి వచ్చిందంటే పెళ్లి కూడా త్వరలోనే ఉంటుందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.







- గోండు యువకుడి ఎదుగుదల చూసి జీర్ణించుకోలేక దుష్ప్రచారం
- ఖానాపూర్‌లో నాలుగు దశాబ్దాల రాజకీయ చరిత్రను తిరగ రాసిన గోండు యువకుడిపై కన్నెర్ర..
- శరవేగంతో సాగుతున్న అభివృద్ధి కంటగింపుగా మారింది
- నియోజకవర్గ ప్రజలతో రాత్రింబగళ్ళు మమేకమవుతూ అభివృద్ధికి కృషి చేస్తున్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్
- కార్యకర్తలు, నాయకుల్లో అసంతృప్తి అంటూ ప్రజలను తప్పుదోవ పట్టించే కుటిల ప్రయత్నం..
- ఎమ్మెల్యేపై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదు.. బొజ్జు అభిమానులు



సభా స్థలాన్ని పరిశీలిస్తున్న ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్, ఎస్పీ





# ఆదివాసీ ఎమ్మెల్యేను బద్నాం చేసేందుకు కుట్ర..!





■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌ను బద్నాం చేసేందుకు కుట్ర జరుగుతోంది. ఆయనను రాజకీయంగా బలహీన పరిచేందుకు కొన్ని శక్తులు పావులు కదుపుతున్నాయి. ఖానాపూర్ నియోజకవర్గంలో ఆయన రాజకీయంగా ఎదుగుతున్న తీరును చూసి ప్రతిపక్షాలే కాదు సొంత పార్టీ నేతలు కూడా జీర్ణించుకోలేక పోతున్నారు. కొంత మంది సొంత పార్టీ నేతలను పట్టించుకోవడం లేదని, ఫోన్‌లో అందుబాటులో ఉండడం లేదని దుష్ప్రచారం చేస్తున్నారు. నాలుగు దశాబ్దాల ఖానాపూర్ నియోజకవర్గ రాజకీయ చరిత్రను తిరుగరాసి ప్రతిపక్షాలను మట్టి కరిపించి వెడ్మ బొజ్జు పటేల్ ఎమ్మెల్యేగా విజయం సాధించడాన్ని పలువురు జీర్ణించుకోలేక పోతున్నారు. ఉద్యమకారుడిగా, సామాజిక కార్యకర్తగా ప్రజల మధ్య పనిచేసి ఎమ్మెల్యేగా ఎదిగిన వెడ్మ బొజ్జు పటేల్ పనితీరు సొంత పార్టీలోని పైరవీకారులకు నచ్చక పోగా ప్రతిపక్షాలను కలవర పెడుతోంది. ఎమ్మెల్యే పని తీరుతో సంతృప్తితో ఉన్న పార్టీ క్యాడర్ ఆయనకు అండగా నిలుస్తోంది. ఇది నచ్చక కొందరు పార్టీ నాయకుల్లో అసంతృప్తి అంటూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు.

వెడ్మ బొజ్జు పటేల్ ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసిన రోజు నుంచి ప్రజలతో మమేకమై పని చేస్తున్నారు. అభివృద్ధిలో వెనుకబడ్డ ఖానాపూర్ నియోజకవర్గంలోని ఊరురా పర్యటిస్తు ప్రజల మౌలిక సమస్యలను పరిష్కరించేందుకు రాత్రింబగళ్ళు కష్టపడుతున్నారు. నియోజకవర్గంలో రహదారి సౌకర్యాలు మెరుగుపర్చడంతో పాటు తాగు నీరు, సాగునీరు, విద్యా, వైద్య, వ్యవసాయం రంగాల అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నారు. గ్రామాల్లోకి సమస్యల పరిష్కారానికి 'పొద్దు పొడుపు-భోజన్నఅడుగు' అనే వినూత్న కార్యక్రమం ద్వారా మార్నింగ్ వాక్ నిర్వహిస్తు గ్రామాల్లో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారానికి పెద్ద పీట వేస్తున్నారు.

నియోజకవర్గంలోని ఖానాపూర్, కడెం, పెంబి, దస్తురాబాద్, జన్నారం, ఉట్నూర్, ఇంద్రవెల్లి మండలాల్లో తీరిక లేకుండా పర్యటనలు చేస్తు అంశాల వారీగా సమస్యల పరిష్కారానికి ప్రయత్నాలు చేస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గంలో అభివృద్ధి శరవేగంతో సాగుతుంది. అయితే కొందరు కావాలని పనిగట్టుకొని ఎమ్మెల్యే సీనియర్ నాయకులను పట్టించుకోవడం లేదని, అభివృధి విషయంలో నాయకులు, కార్యకర్తలతో చర్చించడంలేదని, ఫోన్లో అందుబాటులో ఉండడం లేదని గిట్టనివారు కొందరు పనిగట్టుకొని ప్రచారం చేస్తున్నారు. సోమవారం ఓ పత్రికలో 'సర్కారుకు ఇబ్బందిగా.. ఆ ఎమ్మెల్యే తీరు' అనే శీర్షికతో వచ్చిన కథనం నియోజకవర్గ కార్యకర్తలను, నాయకులను తీవ్ర అసంతృప్తికి గురిచేసింది. వార్త కథనం పూర్తిగా కల్పితమని కాంగ్రెస్ నాయకులు పేర్కొంటున్నారు.



వరద ప్రభావిత ప్రాంతాల్లో వెడ్మ బొజ్జు పర్యటన



వరద ప్రభావిత ప్రాంతాల్లో వెడ్మ బొజ్జు పర్యటన



పేదల ఆకలి తీర్చుతున్న 'బొజ్జన్న బువ్వ'



ఇంద్రవెల్లి అమరుల స్తూపం వద్ద పర్యాటక పనులకు శంకుస్థాపన చేస్తూ...



శాంతిభద్రతలపై నిత్యం పోలీసు అధికారులతో సమీక్ష



ఫోన్‌ఇన్ కార్యక్రమంలో ప్రజా సమస్యలు తెలుసుకుటూ..



ప్రజలతో.. ప్రజల మధ్య



పేదలకు.. కళ్యాణ కాంతులు



విద్యార్థులకు అండగా భరోసా




# పత్తి కొనుగోలు వాయిదా

## అకాల వర్షంతో 23కు బదులు 25కు వాయిదా

## మార్కెట్ యార్డ్‌ను సందర్శించిన కలెక్టర్, ఎస్పీ

**ఆదిలాబాద్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**

సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్, ఎస్పీ గౌస్ ఆలం, సంబంధిత అధికారులతో మార్కెట్ యార్డ్‌ను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం 23న ప్రారంభం కానున్న పత్తి కోనుగోలు 25కు వాయిదా వేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. రానున్న రెండురోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున 25కువాయిదా వేయడం జరిగిందన్నారు.



# తుడుం దెబ్బ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా







## రైతు రుణమాఫీ చేయాలని డిమాండ్
## పోలీసులు, ఆదివాసీల మధ్య స్వల్ప ఉద్రిక్తత

**ఆదిలాబాద్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చి న హామీలో భాగంగా ఎలాంటి షరతు లు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపట్టిన ఈ ధర్నాలో పోలీసులకు ఆదివాసి రైతులకు మధ్య తోపులాట చోటు చేసుకుంది. దీంతో స్వల్ప ఉధృతకు దారి తీసింది. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అమాయ కులైన ఆదివాసులకు రుణమాఫీలు అన్యాయం జరిగిందని, వెంటనే అర్హులైన వారందరిని గుర్తించి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ, నినాదాలతో హోరే త్తించారు. ఈ సందర్భంగా తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎటువంటి షరతులు లేకుండా రైతు రుణాలు వెంటనే మాఫీ చేయాలని, రైతు బందు భరోసా, క్వింటాల్ పత్తికి పది వేల రూపాయలు చెల్లించాలని అన్నారు. అయితే అదిలాబాద్ జిల్లా కలెక్టర్ ను కలిసి మెమోరాండం ఇచ్చేందుకు వెళ్తున్న ఆదివాసీ మహిళా రైతులను అసభ్య పదజాలంతో దూషిస్తూ, నెట్టివేస్తూ అవమాన పరిచిన పోలీస్ అధికారులపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు. విషయం తెలుసు కున్న కలెక్టర్ ఆదివాసుల ఆందోళన వద్దకు వచ్చి, వారితో మాట్లాడి సమస్యకు పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటామని, విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. దీంతో మహిళ రైతులు, రైతులు ఆందోళనను విరమించారు.

# రూ. కోటి విలువ చేసే గంజాయి దహనం





48 కేసుల్లో, 411 కేజీల గంజాయి దహనం

**ఆదిలాబాద్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**

అదిలాబాద్ జిల్లాలో 48 కేసుల్లో 411 కేజీల గంజాయిని సోమవారం సాయంత్రం నిజామాబాదులో దహనం చేశారు. వివిధ కేసుల్లో పట్టుకున్నటువంటి గంజాయిని దహనం చేయాలని ఉన్నతాధికారులు ఇచ్చిన ఆదేశాల మేరకు అదిలాబాద్ జిల్లాకు చెందినటువంటి అదిలాబాద్ ఇచ్చోడు ఉట్నూర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో ఉన్నటువంటి 411 కేజీల గంజాయిని నిజామాబాద్ జిల్లాలోని శ్రీ మెడికేర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో ఈ గంజాయిని దగ్ధం చేసినట్లు ఆదిలాబాద్ డిప్యూటీ కమిషనర్ నరసింహారెడ్డి తెలిపారు. దగ్ధం చేసిన గంజాయి విలువ సుమారు రూ.కోటి ఉంటుందని అధికారులు తెలిపారు. అదిలాబాద్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో 340 కేజీలు ఇచ్చోడులో 37 కేజీలు ఉట్నూర్ లో 33 కేజీల గంజాయిని డిస్ట్రాయిడ్ చేశారు. ఈ గంజాయిని ఆదిలాబాద్ ఎక్సైజ్ సూపరిండెంట్ హిమశ్రీ, పోలీస్ స్టేషన్లో సిఐలు కలిసి దహనం చేశారు.

వివిధ కేసుల్లో పట్టుకున్నటువంటి గంజాయిని దహనం చేసినటువంటి అదిలాబాద్ ఎక్సైజ్ అధికారులకు సిబ్బందికి ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ వివి కమలాసన్ రెడ్డి అభినందనలు తెలిపారు.

# జోగురామన్నపై కేసు నమోదు

## సీఎం సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు..

**ఆదిలాబాద్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**

ఈ ఖరీఫ్ సీజన్లో రైతు భరోసా ఇవ్వడం లేదని రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా ఆదివారం ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా బిఆర్ఎస్ నాయకులు నిరసనలు చేపట్టారు. ఇందులో భాగంగా ఆదిలాబాద్ జిల్లా బేల మండల కేంద్రంలో మాజీ మంత్రి ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు జోగురామన్న ఆధ్వర్యంలో సీఎం రేవంత్ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఇందులో భాగంగా జోగు రామన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్ల రైతు ద్రోహి, సీఎం రేవంత్ 420.. అని నినాదాలతో హోరెత్తించారు. అయితే ముఖ్యమంత్రిని అవహేళన చేస్తూ సీఎం హోదాలో ఉన్నటువంటి రేవంత్ రెడ్డి ప్రతిష్టను దిగజార్చారని దిష్టి బొమ్మ దహనం చేశారు. దీనిపై సీరియస్ గా స్పందించిన పోలీసులు ఈ మేరకు మాజీ మంత్రి జోగు రామన్న తో పాటు మాజీ గ్రంథాలయ చైర్మన్ మనోహర్, బేల మండల నాయకుడు సతీష్ పవార్, నాయకులు మంగిష్ ఠాక్రే, గంభీర్ ఠాక్రే, సురేష్‌లపై కేసులు నమోదు చేసినట్లు ఆదిలాబాద్ డిఎస్పి జీవన్ రెడ్డి పేర్కొన్నారు. 24న ఆదిలాబాద్‌లో రైతు సమస్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వస్తున్న నేపథ్యంలో మాజీ మంత్రిపై కేసు నమోదు చేయడంపై ఆదిలాబాద్‌లో కలకలం రేపుతోంది.

## జైనూర్ మండల కేంద్రంలో

# సెక్షన్ 144 సీఆర్పీఎస్/163 బీఎన్ఎస్ఎస్‌లో సడలింపు

**ఆసిఫాబాద్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**



జైనూరు మండల కేంద్రంలో సెక్షన్ 144 సిఆర్పిఎస్163 బిఎన్ఎస్ఎస్‌లో సడలింపు ఇస్తున్నట్టు జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. విద్యార్థుల చదువును దృష్టిలో ఉంచుకొని వారికోసం జైనూరు మండల కేంద్రంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సెక్షన్144 సిఆర్పిఎస్163 బిఎన్ఎస్ఎస్‌లో సడలింపు ఇచ్చినట్టు తెలియజేశారు.గత నెలలో చెలరేగిన ఘర్షణల కారణంగా జాట్కనర్ కేంద్రంలో 144 సెక్షన్ విధించినట్టు, ప్రజల వినతుల మేరకు , వారి పిల్లల చదువుల సౌకర్యార్థం 144 సెక్షన్లో సడలింపు ఇస్తున్నట్టు జిల్లా ఎస్పీ తెలియజే శారు. మిగతా సమయాలలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఎవరైనా ర్యాలీలు, ధర్నా లాంటివి చేయదలచిన వారి పైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఏదైనా సమస్య ఉంటే శాంతియుత మార్గం ద్వారా పోలీసులను సంప్రదించి పరిష్కరించుకో వాలని, ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్లయితే చర్యలు తీసుకుంటామన్నారు.

## పోలీసు అమరవీరుల త్యాగలను స్మరిస్తూ

# ఆదిలాబాద్‌లో కొవ్వొత్తుల ర్యాలీ



**ఆదిలాబాద్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**

పోలీస్ అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాల్సిన అవసరం ఉందని కలెక్టర్ రాజార్షిషా, ఎస్పీ గౌస్ ఆలం అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సోమవారం సాయంత్రం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొని ర్యాలీని ప్రారంభించారు. అనంతరం సిబ్బందితో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. డీఎస్పీలు, సిఐలు, ఎస్సైలు తదితరులున్నారు.





# క్షేత్ర స్థాయి పర్యటనకు శిక్షణ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు

**ఆదిలాబాద్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**

క్షేత్ర పర్యటనకు శిక్షణ ఐఏఎస్, ఐఆర్ఎస్, ఐపిఎస్ అధికారులు ఆల్ ఇండియా సర్వీసెస్, సెంట్రల్ సివిల్ సర్వీసెస్ ఆఫీసర్స్ 21 మంది సోమవారం జిల్లాకు వచ్చిన సందర్భంగా జిల్లా పాలనాధికారి రాజర్షి షా, జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, అటవీ శాఖ అధికారి ప్రశాంత్ బాజీరావ్ పాటిల్ లతో కలిసి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ క్షేత్ర పర్యటనకు వచ్చిన 21 మంది శిక్షణ అధికారులకు స్వాగతం పలికారు. అనంతరం శిక్షణ అధికారులను జిల్లా కలెక్టర్ పరిచయం చేసుకొని జిల్లాలో మహిళా శిశు సంక్షేమశాఖ, విద్యా, మిషన్ భగీరథ, మున్సిపల్, పంచాయతీ, వ్యవసాయ శాఖలకు సంబంధించిన ఆయా శాఖల బ్రీఫ్ నోట్ వివరాలను వారికి వివరించారు. ఈ సందర్భంగా బేలలోని సిర్సన్న, తాంసి మండలం పొన్నారి, జైనథ్ మండలం పెండల్‌వాడ, అదిలాబాద్‌రూరల్ గ్రామాలలో వీరు పర్యటించనున్నారని, మున్సిపాలిటీలు, వార్డుల్లో క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయడం జరుగుతుందని, నాలుగు బృందాలుగా గ్రామాలు, మున్సిపాలిటీలలో పర్యటిస్తారన్నారు.